ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 01.10.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వేములవాడ అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యాత ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల బహిరంగ సభలో వెల్లడించారు.

2. సీఎం రేవంత్ రెడ్డి మత సంబంధ అంశాలపై మాట్లాడకుండా ఇచ్చిన హామీలు అమలు చేస్తే ప్రజల మద్దతు కాంగ్రెస్‌కు లభిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హితవు పలికారు.

3. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు ఉండబోదని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారక రామారావు స్పష్టం చేశారు.

4. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.

**రేవంత్‌రెడ్డి**

కేటీఆర్‌తో పాటు కేసీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావుల ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలని సిరిసిల్ల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సభకు ముందు మంత్రులు, కార్యకర్తలతో కలిసి 3 కి.మీ. పాదయాత్ర నిర్వహించిన సీఎం, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కేసీఆర్ గతంలో చేనేత, గీత కార్మికులను ఆదుకుంటామని, వేములవాడ అభివృద్ధికి రూ. 100 కోట్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని

విమర్శించారు. BRS పదేళ్లలో రూ. 2,234 కోట్లు ఖర్చుచేస్తే , తమ ప్రజా ప్రభుత్వం రెండున్నరేళ్లలోనే రూ.1,730 కోట్ల నిధులు ఇచ్చిందని తెలిపారు. ఆలయాల అభివృద్ధి, యంగ్ ఇండియా స్కూళ్లు , పోలీస్ స్టేషన్ల నిర్మాణం , రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని సీఎం స్పష్టం చేశారు.

సీఎం బైట్

పిటిసి, సిరిసిల్ల

**మహేష్ కుమార్ గౌడ్**

సిరిసిల్ల సభలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ , ప్రతి ఎన్నికకు సిరిసిల్ల ప్రజాప్రతినిధి ఆస్తులు పెరగడంపై ప్రశ్నిస్తూ , రాష్ట్రంలో ప్రజాపాలన-2 తప్పక వస్తుందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ. 500 కోట్ల చేనేత బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బాధ్యతారాహిత్యంగా ప్రతిపక్షాలు సభా సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే కరీంనగర్ ప్రాజెక్టులు నిర్మితమయ్యాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొనగా , ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను దాదాపు రూ. 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నందుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సీఎం కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నేరెళ్ల బాధితులకు రూ.10 లక్షల చెక్కులను అందజేయగా, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డెస్క్

**కిషన్‌రెడ్డి**

మెజారిటీ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా రేవంత్ మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ప్రజలలో విభేదాలు సృష్టించేలా మాట్లాడాల్సిన అవసరం రేవంత్‌రెడ్డికి ఏం వచ్చిందని ప్రశ్నించారు. హామీలు గురించి అడిగితే కొత్త వివాదాలు తెరపైకి తెస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ మెప్పుకోసమే రేవంత్‌రెడ్డి అలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. మత సంబంధ అంశాలపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదని , హామీలు అమలు చేసి మంచి పాలన అందిస్తేనే ప్రజల సపోర్టు కాంగ్రెస్‌కు వస్తుందన్నారు. మతం , కులం, ప్రాంతాల మధ్య విబేధాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్న కిషన్‌రెడ్డి , రాజకీయ అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుందని విమర్శించారు.

డెస్క్

**RAMACHANDER RAO:**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాప్రతినిధిగా , ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్ ' నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. తార్నాకలో మొక్కలు నాటిన రాంచందర్ మాట్లాడుతూ ... సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు రక్తదానం , స్వచ్ఛతా డ్రైవ్‌లు కొనసాగుతాయని , పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు సంరక్షించాలని కోరారు.

DESK

**GOVERNOR:**

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ చేపట్టిన 18వ 'పెయింట్ ది సిటీ పింక్ ' ప్రచారానికి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా రాజ్‌భవన్ , చార్మినార్ సహా హైదరాబాద్‌లోని ఎనిమిది ప్రముఖ కట్టడాలు గులాబీ కాంతులతో వెలిగాయి. "పెయింట్ ది సిటీ పింక్ ' కేవలం భవనాలను వెలిగించడం కాదని.. ఆశ, ధైర్యాన్ని నింపుతూ రొమ్ము క్యాన్సర్‌పై మౌనాన్ని వీడి , ముందస్తు గుర్తింపుతో ప్రాణాలను కాపాడాలనే సందేశాన్ని చాటడమని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు.

ప్రపంచంలో వరుసగా 18 ఏళ్లుగా ఇలా భవనాలను గులాబీ రంగులోకి మారుస్తున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమేనని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ పి. రఘురామ్ తెలిపారు.

DESK

**KTR:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాతో పొత్తు ఉండబోదని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారక రామారావు స్పష్టం చేశారు. సైద్ధాంతికంగా వ్యతిరేకమైన భాజపాతో గతంలోనూ పొత్తు పెట్టుకోలేదని, భవిష్యత్తులోనూ ఒంటరిగానే పోటీ చేస్తామని తెలిపారు. కొచ్చిన్‌లో జరిగిన ఒక ప్రైవేట్ మీడియా సదస్సులో కేటీర్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ డీలిమిటేషన్ విధానంతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే , రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన 420కి పైగా హామీల్లో ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేకపోయిందని , రేవంత్‌రెడ్డి దిల్లీకి మాత్రమే విధేయుడిగా ఉన్నారని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్‌పై తీవ్ర అసంతృప్తి ఉందని, తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నేతృత్వంలో BRS ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

DESK

**అమిత్ షా పర్యటన**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అక్టోబర్ 4న తెలంగాణలో పర్యటిస్తారు. 3న రాత్రికి హైదరాబాద్ చేరుకుని హోటల్ కాకతీయలో బస చేస్తారు. పర్యటనలో భాగంగా 4వ తేదిన మెదక్ జిల్లా , బ్రాహ్మణపల్లి వద్ద అమూల్ సంస్థ నిర్మించే మిల్క్ యూనిట్‌కు భూమిపూజ చేస్తారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత కరీంనగర్ లోని ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు.

డెస్క్

**మంచిర్యాల**

ఉద్యాన పంటల సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని మంచిర్యాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి అనిత అన్నారు. బెల్లంపల్లిలో రైతులతో మాట్లాడుతూ... జిల్లాలో 22,645 ఎకరాలలో ఉద్యాన పంటలు విస్తరించి ఉన్నాయన్నారు. ఉద్యాన పంటల విస్తరణ చేపట్టడానికి ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా వివిధ పథకాలను అమలు చేస్తుందని రైతులు వీటిని వినియోగించుకోవాలన్నారు.

పిటిసి, మంచిర్యాల

**కరీంనగర్**

పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ద్వారా ప్రతి ఒక్క గృహ యజమాని తమ ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పరచుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్కో సంస్థ మేనేజర్ దురిశెట్టి మనోహర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కోటి మంది గృహాలకు పీఎం సూర్య ఘర్ పథకాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

బైట్: కరీంనగర్ జిల్లా రెడ్కో సంస్థ మేనేజర్ దురిశెట్టి మనోహర్

పిటిసి, కరీంనగర్

**క్యాబినెట్ మీటింగ్**

నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ముఖ్యంగా గ్లోబల్ సమ్మిట్- 2027 నిర్వహణ , మెట్రో ఫేజ్- 1 స్వాధీనంతో పాటు మెట్రో ఫేజ్- 2 విస్తరణ , నిర్మాణ వ్యయంపై మంత్రిమండలి కీలక చర్చ జరపనుంది. మరోవైపు మూసీ రివర్ ఫేజ్- 1, భూసేకరణ ప్రక్రియతో పాటు రీజినల్ రింగ్ రోడ్

నిర్మాణం, నిధుల సమీకరణ , అనుమతులపై స్పష్టత రానుంది. ఉద్యోగులకు సంబంధించిన డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లుల పరిష్కారంతో పాటు 'రాజీవ్ యువ వికాసం ' పథకం విధివిధానాలు, ప్రారంభ తేదీని నేటి కేబినెట్ భేటీలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.

పిటిసి, హైదరాబాద్

**నాగర్ కర్నూల్**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లో తాత్కాలికంగా నిలిపివేసిన జంగిల్ సఫారీ సేవలు ఈ రోజు నుంచి పునఃప్రారంభం కానున్నట్లు నాగర్కర్నూల్ జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర తెలిపారు. వర్షాకాలం వల్ల అటవీ జంతువు సంతానోత్పత్తి ఉంటుందని , అందుకే గత మూడు నెలల నుంచి సఫారీ సేవలు నిలిపి వేయడం జరిగింది అన్నారు.

పిటిసి, నాగర్ కర్నూల్ జిల్లా